పండగలా ప్రారంభోత్సవం

మల్కాజిగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ప్రారంభం

గౌతంనగర్: అమృత్ భారత్ పథకంలో భాగంగా మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం పండగ వాతవరణలలో నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 27.6 కోట్ల నిధులతో చేపట్టవల్సిన పనులకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో భాగంగా స్టేషన్‌లో లిఫ్టులు, ఎక్స్‌లేటర్‌లు, పరిసరాల పరిశుభ్రత, రోడ్ల వెడల్పు తదితర సౌకర్యాలను కల్పించనున్నారు. కార్యక్రమానికి పార్టీలకతీతంగా పలువురు నాయకులు హాజరయ్యారు. ఇటీవల రైల్వే పాఠశాల, కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ తదితర పోటీలలో విజేతలుగా నిలిసిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో మధ్యప్రదేశ్ బీజేపీ ఇచార్జి మురళీధర్‌రావు, డీఆర్‌యూసీసీ సభ్యులు నూర్ అహ్మద్, మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాంచందర్, కార్పొరేటర్‌లు మేకల సునీతయాదవ్, శ్రవణ్‌కుమార్, రాజ్యలక్ష్మీ, ప్రేమ్‌కుమార్, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మధ్యప్రదేశ్ బీజేపీ ఇంచార్జి మురళీధర్‌రావు

క్లుప్తంగా...

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఉప్పల్: ఉప్పల్ పరిధిలో ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ కిరణ్ తెలిపారు. 11 కేవి ఆదర్శ్‌నగర్ ఫీడర్ పరిధిలోని సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు ఆదర్శ్‌నగర్, ఆనంద్ నగర్ వేంకటేశ్వర కాలని ఉప్పల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. 11 కేవి చిలుకానగర్ ఫీడర్ మరమ్మత్తుల కారణగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గణేష్ నగర్, సెవన్ హిల్స్ కాలని, శ్రీనివాస హైట్స్, సాయిరాంనగర్ కాలని తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



మల్లాపూర్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. హరితహారంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ జనప్రియ టౌన్‌షిప్‌లో కాలనీవాసులతో కలిసి ఆయన మొక్కలు నాటారు.కార్యక్రమంలో జనప్రియ టౌన్‌షిప్ అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి ఆంటోనీ, గణేష్, పాండు, నారాయణమూర్తి, సత్యప్రసాద్, శ్రీనివాస్, ప్రవీణ్, రఘు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ

అల్వాల్: ఇటీవల నగర వ్యాప్తంగా పింక్ ఐ (కండ్లు) లక్షణాలతో బాదపడుతున్న చిన్నారులకు ఆదివారం యాప్రాల్‌కు చెందిన లక్ష్మీనారాయణ ఆసుపత్రి నిర్వాహకులు ఉచితంగా బ్లాక్ కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్. ధనలక్ష్మీ, డాక్టర్ సత్యనారాయణబాబు తదితరులు ఉన్నారు.

మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించనున్న ఉప్పల్ వాసి


జయ సింహా

ఉప్పల్ : ఉప్పల్‌కు చెందిన జయసింహా గౌడ్ రష్యాలో ఉన్న మౌంట్ ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించనున్నాడు. ఈ నెల 7న నగరం నుంచి రష్యాకు ప్రయాణం అవుతునట్లు వెల్లడించాడు. అత్యంత సహాసోపేతమైన శిఖరం ఎత్తు దాదాపుగా 20 వేల అడుగులు అధిరోహించడానికి ఎనిమిది రోజులు పట్టవచ్చని అంచనా.

ఘనంగా మారు బోనాలు



రామంతాపూర్ : గత నెల 16న జరిగిన బోనాల పండుగ సందర్భంగా ఓల్డ్ రామంతాపూర్ రోడ్డు మహంకాళి దేవాలయంలో పచ్చికుండపై నిలబడి బోనాల పండుగ ముగిసిన 15 రోజుల తరువాత మారు భోజనం చేయాలని భవిష్యవాన్ని చెప్పిన ఏర్పుల విజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం ఆదివారం రామంతాపూర్‌లోని మహంకాళి ఆలయం వద్ద స్థానికులు మారు బోనం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యం


నాచారం డీపీఎస్‌లో స్పోర్ట్స్ మీట్ దృశ్యం

మల్లాపూర్: నాచారం డివిజన్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం స్పోర్ట్స్ హస్టలర్స్ రీయూనియన్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించ ,వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత స్థాయిలో ఉన్న వందలాది మంది మాజీ క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. దేశం గిర్వంచదగ్గ అనేక మంది క్రీడాకారులను తెలంగాణ రాష్ట్రం అందించిందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర్‌రెడ్డి, రవికుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: సామాజిక బావనతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో జీనియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, రంగు ప్రసాద్‌గౌడ్, దూసరి నవీన్‌గౌడ్, సాయికుమార్, మల్లేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్‌కు ఘన నివాళి



చర్లపల్లిలో నివాలులర్పిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి

కుషాయిగూడ: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఆదివారం చర్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి హజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జౌండ్ల ప్రభాకర్‌రెడ్డి, డప్పు గిరిబాబు, అనిల్ ముదిరాజ్, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, బోదాసు లక్ష్మీనారాయణ, గరిక సుధాకర్, రంగు ప్రసాద్‌గౌడ్, ప్రహ్లాద్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో...

మల్లాపూర్: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బోదాసు లక్ష్మీనారాయణ, వాసుగౌడ్, పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో...

మల్కాజిగిరి: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని మల్కాజిగిరి టీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీతాయాదవ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో రాముయాదవ్, సత్యమూర్తి పాల్గొన్నారు.


ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు

లక్ష్మీనగర్ కాలనీ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి


లక్ష్మీనగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిని సత్కరించిన కాలనీవాసులు


న్యూ శ్రీనివాస్‌నగర్ కాలనీ అధ్యక్షుడు ఆనంద్ ముదిరాజ్‌ను సత్కరిస్తున్న కాలనీవాసులు

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్, లక్ష్మీనగర్ కాలనీ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన కాలనీ ఎన్నికల్లో ఆయనను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాము, ఉమా, ప్రదాన కార్యదర్శిగా శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీగా సునీత, కోశాధికారిగా రంజిత్, ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా రమేష్, రేణుక, మురళి, చంద్రం, వెంకటేష్, సలహాదారులగా సంతోష్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి నియమితులయ్యారు.

న్యూ శ్రీనివాస్‌నగర్ కాలనీ అధ్యక్షుడిగా ఆనంద్ ముదిరాజ్ ..

ఏఎస్‌రావునగర్ డివిజన్, న్యూ శ్రీనివాస్‌నగర్ కాలనీ అధ్యక్షుడిగా ఆనంద్ ముదిరాజ్ రెండోసారి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటిని ప్రకటిస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఆనంద్ ముదిరాజ్ వెల్లడించారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

కుషాయిగూడ: చర్లపల్లి, మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరపుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డిలతో పాటుగా పలువురికి ఫ్రెండ్‌షిఫ్ బ్యాండ్‌కు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, జౌండ్ల ప్రభాకర్‌రెడ్డి, బోదాసు లక్ష్మీనారాయణ, కాసం మహిపాల్‌రెడ్డి, సీతారాంరెడ్డి, అనిల్ ముదిరాజ్, ఎండి బాజీబాషా, రంగు ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో..

మల్కాజిగిరి: ఫ్రెండ్‌షిఫ్‌డేను మల్కాజిగిరిలో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పదవతరగతి చదువుకున్న 1999 బ్యాచ్ విద్యార్థులు గీతానగర్‌లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఫ్రెండ్స్‌షిఫ్ డే సందర్భంగా ప్రతి ఏటా సంబరాలు జరుపుకుంటామని నిర్వాహకుడు సక్కూరి ప్రసాద్ తెలిపారు.




ఉచిత వైద్య శిబిరానికి స్పందన



మందులు పంపిణీ చేసిన మురళీధర్‌రావు

మల్కాజిగిరి: ఓపెన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వెస్ట్ శ్రీకృష్ణానగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు మురళీధర్‌రావు ప్రారంభించారు. మురళీధర్‌రావు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వలన పేద,మధ్య తరగతి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి


టీం లీడర్స్‌ను అభినందించిన కౌశిక్‌రెడ్డి

బోడుప్పల్: విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన ఇన్వెస్టిట్యూర్ సెరిమని కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ దశ నుంచి ఎన్నికలు నిర్వహించి విద్యార్థులను నాయకులు ఎన్నుకోవడం వల్ల చిన్నతనం నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటారన్నారు. పాఠశాల రీజనల్ టెక్నికల్ డైరెక్టర్ ఆఫరేషన్స్ కౌశిక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నళిని జయ పాల్గొన్నారు.

వైభవంగా బోనాల ఉత్సవాలు


బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఆదివారం బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి, బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, కాటపల్లి లతా చంద్రారెడ్డి, చీరాల నర్సింహ్మా, బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉప్పల్‌తో గద్దర్‌కు అనుబంధం


ఉప్పల్ మండల కార్యాలయ ఆవరణలో రైతు దీక్షలో కూర్చున్న గద్దర్ (ఫైల్)

ఉప్పల్: ఉప్పల్‌కు గద్దర్‌కు విడదీయలేని అనుబంధం ఉంది. ఉప్పల్ భగాయత్ భూములకోసం వందలాది మంది రైతులు చేస్తున్న దీక్షకు గద్దర్ హాజరై రైతుల పక్షాన నిలబడి పోరాటం చేశారని ఉప్పల్ భగాయత్ రైతు సంఘం నేతలు గద్దర్ లేడన్న వార్త విని విచారం వ్యక్తం చే సారు. రైతులకు మద్దతుగా వచ్చిన గద్దర్ అదే గడ్డి భూముల్లో మోకాళ్లపై నిలబడి పాడిన పాటను పదే పదే గుర్తుకు చేసుకున్నారు. ఆకుల మహేందర్ నేతృత్వంలో నిర్వహించిన రైతుల ఉద్యమానికి గద్దర్ హాజరైనారు.

అలరించిన కూచిపూడి నృత్యం



ఉప్పల్: ఉప్పల్ మిని శిల్పారామంలో కూచిపూడి నృత్యం అలరించింది. కృతి డాన్స్ ఆకాడమీ గరువు లలిత తిరునగరి శిష్య బృందం నిర్వహించిన నృత్యం ఆద్యంతం ప్రేక్షకులు అలరించింది. మూషిక వాహనం, బ్రహ్మాంజలి, వినరో బాగ్యం, దేవ దేవం భజే, జతీ స్వరం, రామాయణ శబ్దం, చంద్రచూడ, శుద్ద బ్రహ్మ తదిత అంశాలలో నృత్యం చేసిన కళాకారులు అందరిని అశ్చర్య పరిచారు.

కాంగ్రెస్‌లో చేరిన మల్కాజిగిరి వాసులు



గౌతంనగర్: కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి, గౌతంనగర్‌లకు చెందిన పలువురు నేతలు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కన్నెమళ్ళ నాగరాజు, బి. సురేష్‌కుమార్‌సింగ్, ఎం. మల్యాద్రి, బి. బాలరాజుయాదవ్, డి. మురళీ, బొజ్జ రవి, కటికల సుశీల లక్ష్మీ, ఉల్లంఘాల రేణుక, ప్రవీణ్‌సింగ్ ఉన్నారు.

నేరేడ్‌మెట్‌లో క్రైస్తవుల భారీ ర్యాలీ

అల్వాల్: గత కొంతకాలంగా మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడిపై నిరసిస్తూ ఆదివారం నేరేడ్‌మెట్ చౌరస్తా నుండి ఇసీఐఎల్ చౌరస్తా వరకు క్రైస్తవ మతపెద్దలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్టిన్ లూథర్ చర్చ్ అధ్యక్షులు దయాసాగర్, జాన్ జోసన్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న రాగిడి


ఇంటి పై కప్పు నిర్మాణం చేసి ఖాజా బీకి అప్పగించిన కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి..

కుషాయిగూడ: ఆపదలో ఉన్న పేద కుటుంబానికి చేయూతనిందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల కురిసిన బారీ వర్షాలకు మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, ఎన్‌టీఆర్‌నగర్ కాలనీకి చెందిన ఖాజా బీ అనే వృద్దురాలి ఇంటి పైకప్పు శిథిలమై ఇళ్లంతా వర్షం నీటితో నిండిపోయింది. విషయం తెలిసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటానని హామి ఇచ్చారు. ఇచ్చిన హామి మేరకు రేకులతో ఇంటి పై కప్పు నిర్మాణం చేపట్టి ఆదివారం ఆమెకు అప్పగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపాక అంజయ్య, నరసింహరెడ్డి, లాజర్, రిజ్వాన్ పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఎల్ఆర్ ట్రస్టు


ఆర్థికసాయం అందజేస్తున్న బీఎల్ఆర్ ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి

కుషాయిగూడ: ఆపదలో ఉన్న పేదలకు బీఎల్ఆర్ ట్రస్టు అండగా నిలుస్తుందని ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన తోకల ఆనంద్ కుటుంబ సభ్యులను ఆదివారం ఆయన పరామర్శించారు. ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు వారికి పది వేల ఆర్థికసాయం అందజేశారు.